క్లుప్తంగా

కేజీబీవీ సందర్శన


విద్యార్థులతో మాట్లాడుతున్న కృపారాణి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం కేజీబీవీని సోమవారం జీసీడీవో కృపారాణి సందర్శించారు. భోజనశాల, వంటసరుకులు పరిశీలించారు. విద్యార్థినుల ఇబ్బందులు అడిగితెలుసుకున్నారు. తరగతి గదిలో ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇటీవల తొమ్మిదో తరగతికి విద్యార్థినులను ఎలుకలు కొరకడంతో జీసీడీవో సందర్శన ప్రాధాన్యత సంతరించుకుంది. జీసీడీవో వెంట ఎంఈవో లక్ష్మీనారాయణ, తదితరులున్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు


ధర్నా చౌక్ వద్ద ఇల్లందకుంట టీచర్లు

ఇల్లందకుంట: పీఆర్‌టీయూ పిలుపు మేరకు సీపీఎస్ రద్దు చేయాలని హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహా ధర్నాకు మండలంలోని పలు పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివెళ్లారు. పీఆర్‌టీయూ మండల ప్రధానకార్యదర్శి పల్లె రాములు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్‌ను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. పాతపెన్షన్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాంచందర్‌రావు పర్యటన విజయవంతం చేయండి


మాట్లాడుతున్న రమణారెడ్డి

ఇల్లందకుంట: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు 3న కరీంనగర్ జిల్లా పర్యటించనున్నారు. బూత్ అధ్యక్షుడు, కార్యదర్శి, సోషల్ మీడియా ఇన్చార్జిలతో సమావేశం ఉంటుందని మండలంలోని నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల ఇంచార్జి ఆకుల రాజేందర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అబ్బిడి తిరుపతిరెడ్డి, రావుల విజయ్‌బాబు, తాళ్ల పాపిరెడ్డి, దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్య శిబిరం


కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

జమ్మికుంట: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో సోమవారం పారిశుధ్య కార్మికులకు వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. వివిధ వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. వైద్యాధికారులు మాట్లాడుతూ... నిరంతరం ప్రజల ప్రాణాలు కాపాడుతున్న కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, వరుణ, వైద్యులు చందన, ఫర్హనుద్దీన్, మహోన్నత పటేల్, సంధ్యరాణి, ఝాన్సీ, సదానందం, హెల్త్ మోహన్‌రెడ్డి, అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ వితరణ



గంగాధర: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాజీ ఉపసర్పంచు గాలిపల్లి నాగలక్ష్మిశ్రీనివాస్ దంపతులు సోమవారం షూ అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.అనితాకుమారి, మాజీ సర్పంచు మడ్లపల్లి గంగాధర్, నాయకులు పంజాల ప్రశాంత్, ఎం. వినయ్‌సాగర్, సామంతుల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, కట్ల శ్రీనివాస్, వేముల రాములు, దేశెట్టి మల్లారెడ్డి, మహిపాల్ రమణ పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు ప్రజల అవస్థలు



గన్నేరువరంలో రోడ్డు దుస్థితి


చొక్కారావుపల్లెలో గుంతలమయమైన రోడ్డు

గన్నేరువరం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆయా గ్రామల ప్రధాన రోడ్లు అడుగు తీసి అడుగు వేయలేని విధంగా తయారయ్యాయి. భారీ గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు, వాహనదారులు అనేక ఇక్కట్లు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వస్తున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. గన్నేరువరం నుంచి చొక్కారావుపల్లె రోడ్డు నడవలేని పరిస్థితికి చేరుకుంది. గుంతల రోడ్డుపై ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రజలు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రతీగ్రామంలో అధ్వాన పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్నారు. డబుల్ రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సమస్య ఉత్పన్నం అవుతుందని మండిపడుతున్నారు. ఇప్పటికైనా గుండ్లపల్లి నుంచి గన్నేరువరం మీదుగా పొత్తూరు వరకు డబుల్ రోడ్డు పూర్తి చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



గంగాధర: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిలోని కొండన్నపల్లి బస్టాండ్ నుంచి హిమ్మత్‌నగర్ వైపు వెళ్లే రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండా సమీప రైతులు ఓ గుంత వద్ద చెట్టు కొమ్మలు పెట్టగా మరో గుంత వద్ద ప్లాస్టిక్ దబ్బా ఏర్పాటు చేశారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన


జమ్మికుంట: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు


గంగాధరలో..

జమ్మికుంట: పట్టణంలోని ఎంఆర్‌సీ భవనం ఎదుట టీజేఏసీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ అమలల్లోకి తీసుకువచ్చి కొత్తగా ఉద్యోగంలో చేరినవారికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. రిటైర్‌మెంట్ తర్వాత సామాజిక భద్రత లేదని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు దబ్బెట రవీందర్, విష్ణుమూర్తి, నాగరాజు, సరిత, సమ్మయ్య, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది భోజన విరామంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అఖిల భారత ఉద్యోగ సంఘాల సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యుకడు డా. ఓడెల్‌కుమార్, ప్రిన్సిపల్, స్టాఫ్ సెక్రెటరీ, రాజేంద్రం, మాధవి, ఉమాకిరణ్, రాజకుమార్, ఎంబాడి రవి, ఎల్ రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సీపీఎస్ రద్దు చేసి పాత పిన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరు రమేశ్, టైపిస్ట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శులు శ్రవణ్‌కుమార్, జయకర్ రెడ్డి, అనిల్ కుమార్ అఖిల్, ఆఫీస్ సబార్డినేట్స్ గోపి, సాయి, అంజయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మద్దతు తెలిపిన ఎంపీడీవో దమ్మని రాము, పర్యవేక్షకులు జీవన్‌రెడ్డి, సీనియర్ సహాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల లచ్చయ్య తదితరులున్నారు.

హుజూరాబాద్: ఎన్నికలకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కార్యాలయంలో నిరసన తెలిపారు. కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగులకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత ఇవ్వని పథకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, కార్యదర్శి శ్రావన్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

'సురవరం' ఆశయసాధనకు కృషిచేయాలి


నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తల

చిగురుమామిడి: సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత నేత సురవరం సుధాకర్‌రెడ్డి దేశరాజకీయాల్లో తనదైన ముద్రవేసుకున్నాడని, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ అందె స్వామి కోరారు. మండల కేంద్రంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సురవరం నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గూడెం లక్ష్మి, తేరాల సత్యనారాయణ, సింగిల్‌విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్‌రెడ్డి, ముద్రకోల రాజయ్య, మండల సహాయకార్యదర్శి బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేశ్, అందె చిన్నస్వామి ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు


బహుమతులు అందిస్తున క్లబ్ అధ్యక్షుడు, సభ్యులు

జమ్మికుంట: వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరంచుకొని సోమవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఎనిమిది జట్లు పాల్గొనగా చల్లూర్, మల్లారెడ్డిపల్లి జట్లు విజేతగా నిలిచాయి. గెలుపొందిన జట్లలకు యూత్ అధ్యక్షుడు నాని, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు రాజయ్య బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో గంధం ప్రశాంత్, రాజు, కిషన్, విజయ్, సన్నీ, రామ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్జీఎఫ్ క్రీడలు

రామడుగు: మండలంలోని వెలిచాల జిల్లా పరిషత్ పాఠశాల క్రీడామైదానంలో మంగళవారం, బుధవారం రెండు రోజుల ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించనున్నామని ఎస్‌జీఎఫ్ క్రీడల కార్యదర్శి దత్తాత్రి శర్మ ప్రకటనలో తెలిపారు. 2న అండర్ 14, 17 బాలికలు, 3న అండర్ 14, 17 బాలురకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ సెలక్షన్ ఉంటుందని, అండర్ 14లో 1-1-2012 తర్వాత, అండర్ -17 విభాగంలో 1-1-2009 తర్వాత జన్మించిన బాల, బాలికలు అర్హులని తెలిపారు. వివరాలక 9849976087 నంబర్ సంప్రదించాలని కోరారు.

చెట్ల కొమ్మల తొలగింపు



రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ ఆయిల్ మిల్లు వైపు వెళ్లే విద్యుత్ లైన్‌తో కరెంట్ అంతరాయం కలుగుతుంది. దీంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న చెట్ల కొమ్మలను గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డి సోమవారం తొలగిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గ్రామస్తులు, పలువురు అభినందిస్తున్నారు.

చీరలు పంపిణీ

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులకు హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకుడు జగదీశ్వర్ సోమవారం చీరలు పంపిణీ చేశారు. బొమ్మనపల్లి, సుందరగిరి, చిగురుమామిడి, చిన్నముల్కనూర్, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో వంట చేస్తున్న 26 మంది మహిళా కార్మికులకు చీరలు అందించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు లక్ష్మణ్‌రావు, హర్షద్, శోభారాణి కాళిదాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

3న ఇంటర్వ్యూ

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి 3న కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నామని ప్రిన్సిపల్ డా.రమేశ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. తెలుగు-1, కామర్స్-1 ఖాళీలు ఉన్నాయని, నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, సంబంధింత ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 11గంటలకు అభ్యర్థులు నేరుగా హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం


సన్మానిస్తున్న సంఘం సభ్యులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట వడ్డెర ఓబన్న యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు సోమవారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా గణేశ్, ప్రధాన కార్యదర్శిగా గండికోట సంపత్, కోశాధికారిగా పల్లపు గణేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వెంకటేశ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

హుజూరాబాద్: పట్టణంలోని ఎంజేపీ బాలికల పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులను ఎలుకలు కరిచిన నేపథ్యంలో గురుకుల పాఠశాలల ఆర్సీవో అంజలి, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, ఎంఈవో భూపతి శ్రీనివాస్ పాఠశాలను సందర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పరీక్షలు చేశారు. పాఠశాలలో పరిశుభ్రతపై ప్రిన్సిపాల్ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సన్మానం


అభినవ్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

జమ్మికుంట: వీణవంక మండం కొండపాక గ్రామానికి చెందిన పానుగంటి పోశయ్య, శారద దంపతుల కూమారుడు అభినవ్ ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించి, ఒడిస్సాలో శిక్షణ పూర్తి చేసుకొని స్వగ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఈదునూరి కుమార్, కోడిపెల్లి సతీష్, పూరెల్ల కుమార్, అంబాటి చందు, మిడిదొడ్డి మధు, కత్తి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదంపై హర్షం

మానకొండూర్: అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రామిడి తిరుపతి హర్షం వ్యక్తం చేశారు. అనేక పార్టీలు బీసీలను రాజకీయంగా వాడుకున్నాయని అన్నారు. ఈసందర్భంగా రాహుల్‌గాంధీ, పీసీసీ జాతీయ కార్యదర్శి ఖర్గే, సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చిగురుమామిడి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని మాజీ జెడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ సోమవారం అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్‌ను 23 శాతానికి తగ్గించిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కుతుందని బీజేపీ నాయకుల మాటల్లో అర్థం లేదన్నారు.

'కాళేశ్వరం'పై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం


నిరసన తెలుపుతున్న రసమయి, నాయకులు


నినాదాలు చేస్తున్న రవిశంకర్, నాయకులు

తిమ్మాపూర్: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నాయకులు ఎల్ఎండీలో అమరవీరుల స్థూపాన్ని డ్యామ్ నుంచి బిందెల్లో తీసుకువచ్చిన కాళేశ్వరం జలాలతో శుద్ధి చేశారు. అనంతరం , పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌ను దహనం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, బీఆర్ఎస్‌పై అసత్య ప్రచారం చేస్తూ బురద రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే యూరియా కొరతను తక్షణమే పరిష్కరించాలన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా, అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్‌లో బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా చేసేందుకు కుట్రలు చేస్తోందని, రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. హుజూరాబాద్‌లో కాళేశ్వరం నీళ్లతో అమరవీరుల స్థూపానికి అభిషేకం చేశారు. అనంతరం యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతుల వద్దకు వెళ్లి మాట్లాడారు. ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.

రామడుగు: కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు మరిచి రాజకీయం చేయడం సరికాదని ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ శివారులో వరదకాలువ వద్ద పూజలు నిర్వహించి, బిందెలతో నీటిని తీసుకెళ్లి తిరుమలాపూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి జలాభిషేకాలను చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలపైనే దృష్టి సారించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతోనే మెట్ట ప్రాంతాలు వేములవాడ, సిరిసిల్ల సస్యశ్యామలంగా మారిన విషయం ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తవుటు మురళి, నాయకులు పాల్గొన్నారు. శ్రీరాములపల్లి, తిర్మలాపూర్ గ్రామాలలో జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాలను మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి ఎగరవేశారు.


చిగురుమామిడి: చిన్నముల్కనూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రైతు 'చెప్పు'కోలేని బాధలు



సైదాపూర్: యూరియా కొరత రైతులను వేదిస్తోంది. ఎక్కడ యూరియా లోడ్ దిగుతుందోనని రైతులు సహకార సంఘాలు, ఇతర ఫర్టిలైజర్ షాపుల చుట్టూ తిరుగుతున్నారు. లోడ్ వస్తుందని తెలిస్తే ఉదయం ఆరు గంటలకే క్యూలో చెప్పులు పెడుతున్నారు. గంటల తరబడి వరుసలో నిలుచుంటున్నారు. ఒక్క రైతుకు ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారు. టోకెన్ దొరకని వారు వెనుదిరిగి వెళుతున్నారు. సోమవారం వెన్కెపల్లి, వెన్నంపల్లి సహకార సంఘాల గోదాంల వద్దకు, ఆకునూర్‌లో ఓ ఫర్టిలైజర్ షాపుకు యూరియా లారీలు వస్తున్నాయని తెలిసి, రైతులు ఉదయం క్యూలో చెప్పులు పెట్టారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు క్యూ కట్టారు. కేంద్ర ప్రభుత్వం యూరియా ఇవ్వడంలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు యూరియా సరఫరా చేయకుండా రైతుల ఉసురుపోసుకుంటున్నాయని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు.

కుంకుమపూజ అన్నదానం


జమ్మికుంట: మొక్కులు చెల్లిస్తున్న మహిళలు


చొప్పదండిలో కుంకుమపూజ


రామడుగు: గోపాల్‌రావుపేటలో..

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో సోమవారం శ్రీసిద్ధి వినాయక మంటపం వద్ద కుంకుమపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో వేదపండితులు పూజా కార్యక్రమం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.

చొప్పదండి: పట్టణంలోని వినాయక మంటపాల వద్ద సోమవారం కుంకుమపూజ, అన్నదానం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. దీపారాధన వివిధ ప్రత్యేక పూజలు చేశారు. చొప్పదండిలోని పాత బస్టాండ్, కోనేరుపల్లిలో జరిగిన కుంకుమ పూజల్లో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా హౌజింగ్‌బోర్డు కాలనీలోని శ్రీ సిదిద్ధి వినాయక సేవా సమితి, కొండూరి కాంప్లెక్స్‌లో గణనాథునికి మహిళలు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీసిద్ధివినాయక సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.